ఎదులాపురం: చీరలు పంపిణీ చేస్తున్న సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు

బోథ్ బస్టాండ్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న సీఐ రమేశ్

ఉట్నూర్‌రూరల్ : బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్

ఇంద్రవెల్లి: పంట పొలంలో నాగలి పట్టిన రైతులు

ప్రత్యేక పూజలు.. పంచాంగ శ్రవణాలు

- ఘనంగా ఉగాది వేడుకలు
- వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టిన రైతులు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళ వారం ప్రజలు సంబురంగా జరుపుకున్నారు. రైతులు ఉదయాన్నే తమ పంటపొలాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఎద్దులను అలంకరించి దుక్కిదున్ని వ్యవసాయ పనులను ప్రారంభిం చారు. ఈ ఏడాది పంటలు బాగా ఉండాలని వేడుకున్నారు. ఇంట్లో తీపి వంటకాలు చేసి కుటుంబ సభ్యులతో కలిసి అరగించారు.

ఎదులాపురం, ఏప్రిల్ 9 : ఆదిలాబాద్‌లోని శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠం వద్ద సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భక్తులకు ఉగాది పచ్చడి అందజేశారు. అదే విధంగా ఉగాది, రంజాన్ పండుగలను పురస్కరించుకొని పేద మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ యోగానందద సరస్వతి స్వామి, ప్రముఖ వ్యాపార వేత్త ప్రకాశ్‌రెడ్డి, సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రముఖులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

ఆదిలాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది పంచాంగ శ్రవణంలో మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొన్నారు. వేద పండితులతో ఉగాది పంచాంగ శ్రావణ పూజను ప్రారంభించి కార్యకర్తలకు ఉగాది పచ్చడిని అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అజయ్, కౌన్సిలర్లు భారత్‌కుమార్, రామ్‌కుమార్, మిష్ణు, నాయకులు విజ్జగిరి నారాయణ, రమేశ్, ఆశన్న, మిట్టపూరే యోగేశ్, మమత పాల్గొన్నారు.

రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో..

వినాయక్‌చౌక్ వద్ద శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ హాజరయ్యారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి పూజలు చేశారు. అనంతరం ప్రజలకు ఉగాది పచ్చడి, గుడాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు భూమన్న, ప్రధాన కార్యదర్శి కోరెడ్డి లెనిన్, సంయుక్త కార్యదర్శి లస్మయ్య, సభ్యులు పాల్గొన్నారు.

అరక పట్టిన ఎమ్మెల్యే

నేరడిగొండ, ఏప్రిల్ 9: ఉగాది పండుగను పురస్కరించుకుని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ దంపతులు మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాజురా గ్రామంలోని సంత్ శ్రీ సేవాలాల్, జగదాంబ దేవీ ఆలయాలను కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పొలంలో అరక పట్టి ప్రత్యేక పూజలు చేశారు.

బోథ్, ఏప్రిల్ 9 : బోథ్‌లోని నాగభూషణం పాఠశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది పచ్చడి కార్యక్రమాన్ని సీఐ రమేశ్ ప్రారంభించారు. సోనాలలో గ్రామస్తులు ఉగాది పచ్చడి తయారు చేసి పంపిణీ చేశారు.

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 9: లక్కారం గ్రామంలో కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ ప్రజలకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. శాలివాహన చక్రవర్తి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా పాత ఉట్నూర్ లోని రామాలయంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ భక్తులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి సంతోష్ దూబే, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్, మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి, కుమ్మర సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్, ఏప్రిల్ 9: పండుగలతో ప్రజల్లో ఉత్సాహం పెరుగుతుందని ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ చౌక్‌లో సామాజిక కార్యకర్త కేశమ్ ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కందుకూరి రమేశ్, వైస్ ఎంపీపీ బాలాజీ, ఆశన్న, నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చోడ/ గుడిహత్నూర్/ బజార్‌హత్నూర్/ ఇంద్రవెల్లి/ నార్నూర్, ఏప్రిల్ 9 : ఇచ్చోడ, సిరికొండ, గుడిహత్నూర్, బజార్‌హత్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ మండలాల్లో భక్తి శ్రద్ధలతో ఉగాది సంబరాలు నిర్వహించారు. రైతులు ఉదయాన్నే వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు.

నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 9 : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అకాడమీ డైరెక్టర్ దన్‌రాజ్, డీసీసీబీ మాజీ చైర్మన్ రాంకిషన్ రెడ్డి, రాము, గంగాధర్, కౌన్సిలర్లు నవీన్ ఉన్నారు.

నిర్మల్ పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్‌లో వేదపండితులు చక్రపాణి నర్సింహా చార్యులచే హోమం, పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి వితరణ, ఆద్యాత్మిక ప్రవచనాలు వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం నారాయణ గౌడ్, అధ్యక్షులు డాక్టర్ కృష్ణం రాజు, భూమారెడ్డి, పోడెల్లి చిన్నయ్య, ఆమెడ శ్రీదర్, వేణుగోపాల కృష్ణ తదితరులున్నారు.

మున్నూరుకాపు మిత్ర మండలి ఆధ్వర్యంలో

నిర్మల్‌లోని మున్నూరుకాపు మిత్ర మండలి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణను సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జాతీయ విత్తన శుద్ధి డైరెక్టర్ అయ్యన్నగారి భూమ య్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎర్రవోతు రాజేం దర్, మిత్ర మండలి అధ్యక్షుడు పుప్పాల రమేష్, ప్రదాన కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భైంసా, ఏప్రిల్, 9 : సాన్ గల్లి మహాదేవ్ మందిరంలో పచ్చడితో పాటు పంచాంగ శ్రవణం నిర్వహించారు. హిందూవాహిని, సత్యసాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పచ్చడి పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గంగాధర్, తూమోల్ల దత్తాత్రి, శ్రీనివాస్, డా. పోశెట్టి, డా. రామకృష్ణ గౌడ్, సత్యసాయిబాబా ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్, సూరి, శ్రీనివాస్, మున్నాలడ్డా, నాయకులు పోశెట్టి, గౌతం పింగ్లే, శ్రీనివాస్, ఉన్నారు.

అల్ఫోర్స్ పాఠశాలలో ఉగాది వేడుకలు

పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో ఉగాది వేడుకలను జరుపుకున్నారు. విద్యార్థులు పచ్చడిని తయారు చేసి పంచిపెట్టారు.

భైంసాటౌన్, ఏప్రిల్, 9: మండల వ్యాప్తంగా రైతులు వ్యవసాయ క్షేత్రాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అరకలతో తొలి దుక్కులు దున్నారు.

కుంటాల, ఏప్రిల్, 9 : కల్లూరులో హిందూ వాహిని ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. దత్త వెంకట సాయి ఆలయంలో పండితుడు ప్రకాష్ ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించారు.

తానూర్, ఏప్రిల్, 09 : మండల కేంద్రంలో రైతు కుటుంబ సభ్యు లు అంబలి కలుషాలతో పొలాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన పనులకు శ్రీకారం చుట్టారు. ఆయా గ్రామాల ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాసర, ఏప్రిల్ 9 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో పూజలను ఘనంగా నిర్వహించారు. బ్రహ్మ ముహూర్తంలో అమ్మవార్లకు వివిధ ఔషదులతో విశేష అభిషేకం, మహానీరాజన మంత్రపుష్ప సేవ పంచాంగ బ్రహ్మధ్వజ పూజలను ఆలయ వైదిక బృంధం ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఆలయంలో పంచాంగ శ్రవణం

బాసర సరస్వతీ అమ్మవారి సన్నిదిలో మంగళవారం ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ శర్మ ఆధ్వర్యంలో నూతన పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైధిక బృంధం, ఆలయ సిబ్బంది, ఉన్నారు.

ముథోల్, ఏప్రిల్, 9 : ముథోల్‌తో పాటు మండల వ్యాప్తంగా వ్యవసాయ క్షేత్రాల్లో రైతులు భూమి పూజ నిర్వహించారు. అనంతరం స్థానిక హనుమాన్ ఆలయం వద్ద చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పోతన్నయాదవ్, తాటివార్ రమేష్, రవి యాదవ్, శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

ఖానాపూర్, ఏప్రిల్ 9: పట్టణంలోని పలు ఆలయాల్లో వేదపండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సాయిబాబా ఆలయం, శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, శ్రీమహాదేవ అన్నపూర్ణ ఆలయం, శ్రీ వేంకటేశ్వరాలయాల్లో అర్చకులు ప్రజలకు పంచాంగం వివరించారు. ప్రజా ప్రతినిధులు, భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు పాల్గొన్నారు.

దస్తురాబాద్, ఏప్రిల్ 9 : మండల కేంద్రంలోని ఆలయాల్లో భక్తులు స్వామి వార్లను దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి మొక్కులను తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు నరేశాచార్యులు, కొండమాచార్యులు, వంశీ కృష్ణచార్యులు, రాజేశ్ పంతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, నూతన పంచాంగ పఠనం చేశారు.

సోన్, ఏప్రిల్ 9 : సోన్ మండల కేంద్రంతో పాటు పాక్‌పట్ల, మాదాపూర్, కడ్తాల్, సాకెర, గంజాల్, న్యూవెల్మల్, బొప్పారం, వెంగ్వాపేట్, రత్నాపూర్ కాండ్లీ, డ్యాంగాపూర్, అక్కాపూర్, చిట్యాల్, తదితర గ్రామాల్లో అన్నదాతలు పంట చేనుల్లో పూజలు చేసి కొత్త పనులకు శ్రీకారం చుట్టారు.

భైంసా : పచ్చడిని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

ఎదులాపురం: పచ్చడి పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్

నిర్మల్ అర్బన్ : మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

ముథోల్ ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తున్న యువజన సంఘం సభ్యులు

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

శ్రీరామనవమి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

భైంసాటౌన్, ఏప్రిల్, 9 : కామోల్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో రెండు రోజుల ఉంచి శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉత్సవాల్లో భాగంగా హరిమౌన స్వామి రోటిగూడ ఆధ్వర్యంలో శ్రీరామ దీక్షల స్వీకారం, గీతా మహాయజ్ఞం, రామాయణ ప్రవచనముల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

అలరించిన 'కుస్తీ పోటీలు'

కుస్తీ పోటీల్లో తలపడుతున్న యువకులు

కుభీర్, ఏప్రిల్ 9 : మండలకేంద్రంలో శ్రీవిఠలేశ్వర ఆలయ కమిటీ, హిందూ వాహిని సంయుక్తంగా నిర్వహించిన కుస్తీ పోటీలు అల రించాయి. మంగళవారం వివేకానంద చౌరస్తాలోని మైదానంలో ప్రథ మంగా చిన్నారులతో రూ.50లతో ప్రారంభమైన ఈపోటీలు యువకులు, మల్లయోధులు తలపడ్డ కుస్తీలతో అందరిని ఆకట్టుకున్నాయి. ఆలయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి.పెంటాజీ, హిందూవాహిని అధ్యక్షుడు నాగభూషణం (మణి), బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నీల అనిల్, వైస్ ఎంపీపీ మొహియుద్దీన్, మండల నాయకులు పాల్గొన్నారు.

11న ఉచిత కంటి వైద్య శిబిరం

ఎదులాపురం, ఏప్రిల్ 9 : ఆదిలాబాద్‌లోని రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, పడగంటి కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌కు చెందిన శరత్ మాక్సి విజన్ కంటి దవాఖాన వైద్యులు పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులు, పోలీస్ డిపార్ట్‌మెంట్ (ఆరోగ్య భద్రత కార్డు కలిగిన వారు), సింగరేణి ఉద్యోగులు, జర్నలిస్టులకు నగదు రహిత శస్త్రచికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 9133900098, 9133900054 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 9 : నిర్మల్ పట్టణంలోని టీఎన్‌జీవో సంఘ భవనంలో మంగళవారం పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ సంఘం జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు వై.సాయన్న మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంతో సంఘం ఎన్నో ఏళ్ల నుంచి పోరాడుతుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రవి, శంకర్, నాయకులు అడ్వ శ్రీకాంత్, శ్రీరాముల శ్రీనివాస్, సురేష్, శ్రీదర్, బాలకృష్ణ తదితరులున్నారు.

రూ. 77వేలు పట్టివేత

భైంసా, ఏప్రిల్ 9 : భైంసాలోని బొర్ర గణపతి సమీపంలో మంగళవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఎండీ ఫయజుల్లాఖాన్ వద్ద రూ. 77వేల నగదు ఉండడంతో వాటిని పట్టుకొని సీజ్ చేసినట్లు పట్టణ సీఐ రాజారెడ్డి తెలిపారు.

పండుగలతో ఉత్సాహం ..

భీంపూర్, ఏప్రిల్ 9 : పండుగలు ఆ ప్రాంత సంస్కృతిని వివరిస్తూ సగటు మనిషిలో ఉత్సాహం నింపుతాయని ప్రముఖ కవి, తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఉదారి నారాయణ అన్నారు. ఆదిలాబాద్‌లోని రిటైర్డ్ ఎంప్లాయీస్ భవనంలో మంగళవారం ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. కవులు తమ కవితలు వినిపించారు. అందరిని సత్కరించారు. కార్యక్రమంలో పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి పడకంటి కిష్టయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజేశ్వర్‌రెడ్డి, తెరవే జిల్లా అధ్యక్షుడు బాలసాని నారాయణ గౌడ్, కవులు లక్ష్మీనారాయణ, గంగన్న, శరత్, వీరన్న, సాయిప్రియ , త్రివేణి ,అరుణ, రిజ్వాన్, శ్రీధర్, రుక్మారెడ్డి, నారాయణరెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

మహనీయుల బాటలో నడవాలి

ఎదులాపురం, ఏప్రిల్ 9 : మహనీయుల బాటలో నడవడమే వారికి నిజమైన నివాళులర్పించినట్లు అని ఏటీడీవో నిహారిక అన్నారు. మంగళవారం ఆదిలాబాద్‌లోని గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో టీఏవీఎస్, టీఏజీఎస్, కేవీపీఎస్ ఆధ్వర్యంలో రాంజీగోండ్ వర్ధంతి, మహాత్మా జ్యోతి బాపూలే, అంబేద్కర్ జయంతి వేడుకలు ముందుగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వెంకట్, రాష్ట్ర అధ్యక్షుడు పూసం సచిన్, ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసన్న, టీఏవీఎస్ నాయకులు ఆత్రం కిష్టన్న, మహేశ్, అర్జున్, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జితేందర్, ప్రవీణ్, స్వామినారాయణ పాల్గొన్నారు.

బోథ్, ఏప్రిల్ 9: పార్డి(కే) గ్రామంలో మంగళవారం రాంజీగోండ్ వర్ధంతిని నిర్వహించారు. గ్రామ జెండా వద్ద గ్రామస్తులు పూజలు చేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు అమృత్‌రావ్ పటేల్, జైతు దేవరి, మెస్రం భూమన్న, మదన్, అనిల్, జయతు, దశరథ్, మహేశ్, నవీన్ పాల్గొన్నారు.

రాంజీగోండ్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

ఇచ్చోడ, ఏప్రిల్ 9 : మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల నాయకులు రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ నాయకుడు మహేందర్ మాట్లాడుతూ రాంజీ గోండ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 9: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌక్‌లో, వడగాం గ్రామంలో ఆదివాసీ గిరిజనులు జెండాను ఆవిష్కరించి రాంజీ గోండ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఇంద్రుపటేల్, నాగోరావ్, లచ్చు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నార్నూర్, ఏప్రిల్ 9 : మండలంలోని జామడ, మరపగూడ గ్రామాల్లో రాంజీగోండ్ వర్ధంతి నిర్వహించారు. రాయిసెంటర్ జిల్లా సార్ మేడి మెస్రం దుర్గు పటేల్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలాధ్యక్షుడు ఇస్రూ రాంజీగోండ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యాదవ్‌షా, మర్సుకోల లక్ష్మణ్, గ్రామపెద్దలు,యువకులు పాల్గొన్నారు.

ఆదివాసులకు ఆదర్శం రాంజీగోండ్

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 9: ఆదివాసులకు మర్సుకోల రాంజీగోండ్ ఆదర్శవంతుడని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ అన్నారు. లక్కారం గ్రామ పంచాయతీ పరిధిలోని రాంజీ గోండ్ నగర్‌లో రాంజీగోండ్ ఆశయ సాధన కమిటీ అధ్యక్షుడు మర్సుకోల తిరుపతి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, మానవ హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావ్, అడిషనల్ డీఎం హెచ్‌వో మనోహర్, రాజ్‌గోండ్ సేవా సమితి ప్రదాన కార్యదర్శి విషంరావ్ పాల్గొన్నారు.

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 9 : పట్టణంలోని చైన్ గేట్ వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు రాంజీ గోండ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు. నవీన్, డిగంబర్, సంతోష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

చైన్‌గేట్ వద్ద

గోండు వీరుడు రాంజీగోండు జీవితం ఆదర్శ నాయమని ఆదివాసీ నాయక్ పోడ్ సంఘం నాయకులు అన్నారు. పట్టణంలో చైన్‌గేట్ వద్ద రాంజీగోండ్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గణేశ్,సాయన్న, మల్లేశ్, మనోజ్, భీంరావ్, లలిత, రేణుక పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మర్సుకోల రాంజీగోండ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ గిరిజనులు


ఇచ్చోడ: రాంజీ గోండ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయకులు


నిర్మల్ టౌన్: .రాంజీగోండ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

పంచాయతీ రాజ్ శాఖ నిధులు కావు

సోన్, ఏప్రిల్ 9 : సోన్ మండలం సాకెర గ్రామంలో ఇటీవల ఓ వెంచర్‌లో వేసిన సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులతో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖకు ఎలాంటి సంబంధం లేదు. ఆయా పనులను ప్రైవేట్ వ్యక్తులు తమ సొంత డబ్బులతో నిర్మించుకున్నారని, ప్రభుత్వపరంగా వేసిన రోడ్డు కాదని పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టారని ఈ నెల 5వ తేదీన నమస్తే తెలంగాణలో 'రూ.15 లక్షల నిధులు దారి మళ్లింపు'పై వచ్చిన కథనానికి అధికారులు స్పందించి ప్రకటన విడుదల చేశారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 9: పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని లక్కారం మాజీ సర్పంచ్ మర్సుకోల తిరుపతి అన్నారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు లక్కారం గ్రామంలో సామాజిక కార్యకర్త సాదిక్ సిద్ధికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్ద ఆత్రం సీతాగోంది గంగాధర్‌రావు, మక్బుల్, రఫు, దేవన్న, భూమన్న, మహేందర్, గ్రామస్తులు, ముస్లింలు పాల్గొన్నారు.

ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

ఇచ్చోడ: ముస్లింలకు పండ్లు తనిపిస్తున్న బోథ్ ఎమ్మెల్యే

ఇచ్చోడ, ఏప్రిల్ 9 : మండల కేంద్రంలోని కోలపూర్ మైదానంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ముస్లింలకు పండ్లు తనిపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఏనుగుల కృష్ణారెడ్డి, ఎంపీపీ నిమ్మల ప్రీతమ్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ముస్లింలు పాల్గొన్నారు.

దళితుల ఆధ్వర్యంలో ఇఫ్తార్..

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 9: మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో దళితుల సంఘం, సామాజిక జిల్లా నాయకులు విశాల్‌పరత్వాగ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల కమిటీ అధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, ప్రధానకార్యదర్శి కామ్‌రాజ్ వాగ్మారే, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్, దళిత సంఘాల నాయకులు జితేందర్, నాగోరావ్, సునీల్, రాజ్‌వర్ధన్, విశాల్‌పరత్వాగ్, ముస్లిం నాయకులు మసూద్, జిలానీబేగ్, జహీర్, అష్జద్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 9 : పార్లమెంట్ ఎన్నికల్లో అదిలాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని సోషల్ మీడియా ఉపాధ్యాక్షుడు రిజ్వాన్ ఖాన్ అన్నారు. పట్టణంలోని మైనార్టీ వార్డులో మంగళవారం మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రజలను అన్ని విదాల మోసం చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కూడ ప్రజలకు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని తెలిపారు. మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యం అని అందుకే వచ్చే ఎన్నికల్లో మైనార్టీలు బీఆర్ఎస్‌కు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఏప్